క్లుప్తంగా

శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించండి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న వెంకటరమణారెడ్డి

గంగాధరనెల్లూరు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డిని గెలిపించాలని జీడీనెల్లూరు నియోజకవర్గ పరిశీలకులు వెంకటరమణారెడ్డి కోరారు. జీడీనెల్లూరులో సోమవారం కరపత్రాలను పంపిణీ చేసి, ప్రచారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గోవిందరెడ్డి, వెంకటేశులురెడ్డి, పుష్పరాజ్, లారెన్స్, సంజీవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అడిషనల్ ఎస్పీని సన్మానించిన ఎంపీపీ



అడిషనల్ ఎస్పీకి సన్మానం చేస్తున్న ఎంపీపీ ఎస్ శ్యామల, శివప్రకాష్‌రాజు

పాలసముద్రం: జిల్లా అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావుకి సోమవారం పాలసముద్రం ఎంపీపీ ఎస్ శ్యామల సన్మానం చేశారు. ఆమె చిత్తూరులోని అడిషనల్ ఎస్పీ కార్యాలయానికి వెళ్లి, ఆయన్ని కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, శాలువకప్పి సన్మానించారు. ఆమె వెంట వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్ శివప్రకాష్ రాజు ఉన్నారు.

గ్యాస్ లీకేజీతో అగ్ని ప్రమాదం



కాలిపోయిన వస్తువులు

నగరి: మున్సిపల్ పరిధిలోని కరకంతాపురం రాములవారి గుడివీధిలో పి.నాగమ్మ అనే మహిళకు చెందిన ఇంట్లో అగ్ని ప్రమాదం సంభవించింది. గ్యాస్ లీకై ఈ ప్రమాదం జరిగింది. ఇంట్లో ఉన్న వస్తువులకు నిప్పంటుకుని మంటలు రేగాయి. వెంటనే స్థానికులు గుర్తించి, అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించడంతో అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. రూ.లక్ష మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక శాఖాధికారి మస్తాన్ తెలిపారు.

నేడు సంకటహర చతుర్థి

కాణిపాకం(యాదమరి): కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయంలో మంగళవారం సంకటహర చతుర్థి వ్రతం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు తెలిపారు. పౌర్ణమి తరువాత నాలుగో రోజు ఉదయం 10 నుంచి 11 గంటల వరకు వ్రతం నిర్వహిస్తామని తెలిపారు.

ప్రతి సామాజిక వర్గ ఆర్థికాభివృద్ధికి కృషి

• డిప్యూటీ సీఎం నారాయణస్వామి



భూమిపూజ చేస్తున్న డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి



ఎన్ఆర్ కండ్రిగ పాఠశాలలో పిల్లలతో ముచ్చటిస్తున్న ఉపముఖ్యమంత్రి

కార్వేటినగరం: ప్రతి సామాజిక వర్గం ఆర్థికాభివృద్ధికి సీఎం జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని, అందుకే ప్రతిగడపలోనూ ఆయన పేరును నిత్యం స్మరించుకుంటున్నారని ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు. సోమవారం మండలంలోని ఆర్కేవీబీపేట, ఎంఎం విలాసం, కేశవకుప్పం పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు ఎంపీపీ లత ఆధ్వర్యంలో ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలందరూ ఆకర్షితులై, ప్రతి ఇంట్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అంటే గౌరవం పెరిగిందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం, గ్రామాల్లో ప్రతి ఇంటికీ శుద్ధ జలం అందించాలన్న తపనతో పల్లెల్లో ఆర్వోప్లాంట్లు ఏర్పాటు చేసి, జలదాతగా నిలిచారన్నారు. అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేని చంద్రబాబు ఇదేమి ఖర్మ, బాదుడే బాధుడు అంటూ అర్థం లేని సమావేశాలు నిర్వహించి. అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంటున్నారని ఆరోపించారు.

చిన్ననాటి కల నెరవేరింది

చిన్నప్పటి నుంచి కన్న కల నేటితో నెరవేరిందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. సోమవారం ఆర్కేవీబీపేటలోని యల్లమ్మగుంట ఆధునికీకరణకు జెడ్పీనిధులు రూ.40 లక్షలతో జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ మార్చిలోపు పనులు పూర్తి చేసి గ్రామస్తులకు అంకితం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ ధనంజయవర్మ, యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనంజయరెడ్డి, సర్పంచ్‌లు దివ్య, జ్యోతి, వైస్ ఎంపీపీలు కార్తీక్‌రెడ్డి, మణెమ్మ, కోఆప్షన్ సభ్యుడు పట్నం ప్రభాకర్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ సుగుణమ్మ, నాయకులు మునస్వామి రాజు, శేఖర్‌రాజు, చందురాజు, గోపీనాథ్, రామమూర్తి, ఉపాధ్యాయురాలు వరలక్ష్మి పాల్గొన్నారు.

ఓ దత్తపుత్రుడా.. సంక్రాంతి ప్యాకేజీ అందిందా.. లేదా?



మాట్లాడుతున్న బాలసుబ్రమణ్యం

శ్రీరంగరాజపురం: 'ఓ దత్తపుత్రుడా..సంక్రాంతి ప్యాకేజీ అందిందా..లేదా?' అని డీసీసీబీ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం ప్రశ్నించారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవకాశవాది, రాజకీయ వ్యభిచారి, ప్యాకేజీకి అమ్ముడు పోయే వ్యక్తి దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ అని, తన స్వార్థం కోసం ఎంతమందినైనా మోసం చేయడానికి సిద్ధపడిన వ్యక్తి అన్నారు. గతంలో చావనైనా చస్తాను కానీ బీజేపీ, టీడీపీతో చేతులు కలపనన్న పవన్ కళ్యాణ్ నేడు ఏ ముఖం పెట్టుకుని చంద్రబాబుతో కలుస్తున్నారని నిలదీశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అనంతరెడ్డి, నాయకులు జనార్దన్, మణి, కాశప్ప, గండు, బాబు, హరిప్రసాద్‌రెడ్డి, ఏకాంబరం, బాబు, తదితరులు పాల్గొన్నారు.

అభ్యసన సామగ్రి వితరణ



సామగ్రి అందజేస్తున్న దాత చంద్రయ్య

నగరి: విజయపురం మండలం కళియంబాకం ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, క్రయాన్స్, స్వీట్లు పంపిణీ చేశారు. సోమవారం పాఠశాలకు విచ్చేసిన ఆయన విద్యార్థులకు అభ్యసన సామగ్రి అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి మాట్లాడుతూ దాత చంద్రయ సేవలు అభినందనీయమని కొనియాడారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దొరస్వామి, కళియంబాకం సర్పంచ్ విద్యాభాస్కర్, ఉపాధ్యాయులు తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ నైపుణ్యాలు పెంచుకోవాలి

• ఇన్‌చార్జి ప్రిన్సిపల్ చెంగల్‌రాజు



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ప్రిన్సిపల్ చెంగల్‌రాజు

కార్వేటినగరం: చాత్రోపాధ్యాయులు డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశిక్షణ సంస్థ (డైట్) ఇన్‌చార్జి ప్రిన్సిపల్ చెంగల్‌రాజు అన్నారు. సోమవారం డిజిటల్ బోధనలో సెల్‌ఫోన్ వినియోగం అనే అంశంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోవిడ్ మహమ్మారి తరువాత పరిస్థితుల్లో పాఠశాలల్లో డిజిటల్ విద్యకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. కంప్యూటర్, ల్యాప్‌టాప్ తదితర సౌకర్యాలు అందుబాటులో లేని మారుమూల పాఠశాలల్లో కూడా ఉపాధ్యాయులు తమ సెల్‌ఫోన్‌ను సమర్థవంతంగా డిజిటల్ బోధనకు వినియోగించవచ్చని, ఇందుకోసం వినియోగించే వివిధ రకాల యాప్‌లపై రీసోర్సుపర్సన్లు అందించే శిక్షణను సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ ఆదర్శ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తరగతి గది బోధన మొత్తం డిజిటల్ మాధ్యమం ద్వారానే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు ప్రభాకర్, నిర్మల, దేవప్రసాద్, మహమ్మద్‌రఫీ, శ్రీనివాసులురెడ్డి, నాగరాజునాయక్, రెడ్డి వెంకటరమణ, ఏపీమోడల్ స్కూల్ ప్రిన్సిపల్ టీఎస్ అనిత పాల్గొన్నారు.

ఆకస్మికంగా పాఠశాల తనిఖీ



మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి

శ్రీరంగరాజపురం: మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలను జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించి, వసతులు సమకూర్చుతుందని చెప్పారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు, జగనన్న విద్య కానుక అందిందా? లేదా అని ఆరా తీశారు. ఎంపీడీఓ కృష్ణయ్య, హెచ్ఎం సోముశేఖర్ ఉన్నారు.

కొండమల్లీశ్వరుడికి ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

వెదురుకుప్పం: మండలంలోని డీఆర్ఎన్ కండ్రిగ సమీపంలో అరుణగిరిపై ఉన్న జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండమల్లీశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. వేకువ జామునే స్వామివారికి నిత్యకైంకర్యాలు నిర్వహించారు. అనంతరం కొండమల్లీశునికి పాలాభిషేకం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో స్వామివారికి విశేషాలంకరణ చేసి, పూజలు జరిపి, భక్తులకు దర్శనం కల్పించారు. తీర్థప్రసాదాలు పంచి పెట్టారు. అలాగే ఆలయ ఆవరణలో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామివారికి పూజలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ప్రజల ఉన్నతికి పథకాలు దోహదం



వైఎస్సార్ సీపీ నాయకులకు కేక్ తినిపిస్తున్న మంత్రి ఆర్కేరోజా

• మంత్రి ఆర్కేరోజా

నగరి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ఉన్నతికి దోహదం చేస్తున్నాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజా తెలిపారు. ఆమె సోమవారం విజయపురం మండలంలోని కాళికాపురం బీసీ కాలనీ, కాళికాపురం, కాళికాపురం దళితవాడలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ముందుగా జగనన్న ప్రజా సంకల్పయాత్రకు నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి కేట్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ మూడేళ్లలో భగవంతుని ఆశీస్సులు, ముఖ్యమంత్రి సహకారంతో ప్రజలందరికీ మంచి చేశామని, ఇకపైనా చేస్తామని తెలిపారు. మంచి చేసిన ప్రభుత్వానికి అండగా ఉంటామని అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో స్పష్టం చేస్తున్నారని వివరించారు. మేనిఫెస్టోలోని 95 శాతం హామీలను అమలు చేసిన ఘనత వైఎస్సార్ సీపీకి మాత్రమే దక్కుతుందని తెలిపారు. పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువులేనని తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి బలంగా నమ్మారని, అందువల్లే పిల్లల చదువులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెనతో ఆర్థిక సహకారం అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు మంజుబాలాజీ, దశరథరాజు, మండల కన్వీనర్ గోపి, కోఆప్షన్ సభ్యుడు రాజేంద్రన్, పీఏసీఎస్ అధ్యక్షుడు హరినాయుడు, ఆర్బీకే చైర్మన్ గుణశేఖర్ రెడ్డి, ఆనంద్, నాయకులు వెంకటేశ్, రమేష్, పాండియన్, రవినాయుడు, శివరాజు, ప్రసన్న, మురళీకృష్ణ, ప్రసాద్, తహసీల్దార్ అమరేంద్ర బాబు, ఎంపీడీవో సతీష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం



గ్రామస్తులతో చర్చిస్తున్న అధికారులు, నాయకులు

వెదురుకుప్పం: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్ అన్నారు. శనివారం మండలంలోని నెమలగుంట గ్రామంలో జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు స్థానిక సమస్యలను ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి స్పందిస్తూ గ్రామానికెళ్లి వారి సమస్యలను గుర్తించి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దీంతో సోమ వారం నెమలగుంట గ్రామంలో తహసీల్దార్ పుల్లారెడ్డి, నాయకులు పర్యటించారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. వారి సమస్యలు విని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలంతో పాటు పక్కా గృహం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులు మాట్లాడుతూ తాగునీటి సౌకర్యం కల్పించి, విద్యుత్ లైన్లు మార్పు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ వెంకటేశ్వర్లు, కో-ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్ రెడ్డి, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు రామయ్య, మాజీ సర్పంచ్ గోవిందన్, నాయకులు రామ్మూర్తి, పొన్నయ్య, పరంధామరెడ్డి పాల్గొన్నారు.

డ్రోన్ల వినియోగంపై అవగాహన సదస్సు



డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

వడమాలపేట: వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం, డ్రోన్‌తో క్రిమిసంహారక మందులు పిచికారీపై అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం వారు మండలంలోని చింతకాల్వ, కాయంపేట, పత్తిపుత్తూరు గ్రామాల్లో వ్యవసాయంలో డ్రోన్ల ఉపయోగించి పురుగు మందుల పిచికారీ చేయడంపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ చిత్తూరు, తిరుపతి జిల్లాలకు సంబంధించి భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారు వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని రైతులకు చేరవేయడానికి రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఎంపిక చేసిందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల్లో డ్రోన్ వినియోగంపై ప్రదర్శన క్షేత్రాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మామూలు పద్ధతి కన్నా ఈ పద్ధతిలో పురుగుమందు ప్రభావం బాగా ఉంటుందని, రైతులు నూతన సాంకేతికతను వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం గ్రామంలో 20 ఎకరాల వేరుశనగ, మిరప పంటలకు డ్రోన్ వినియోగించి, పురుగుమందు పిచికారీపై ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీకే సీనియర్ శాస్త్రవేత్తలు సుధాకర్, దివ్య, రాము కుమార్, వ్యవసాయాధికారి విజయ కుమార్ పాల్గొన్నారు.

సకాలంలో పరీక్షలతోనే మాతాశిశుమరణాల నివారణ



గర్భిణీని పరీక్షిస్తున్న వైద్యాధికారి మోహన్‌కృష్ణ



గర్భిణులకు సూచనలు చేస్తున్న ఆరోగ్య విద్యాధికారి రాజేంద్రప్రసాద్

పాలసముద్రం: గర్భిణులకు సకాలంలో వైద్య పరీక్షలు చేస్తేనే మాతాశిశు మరణాల నివారణ సాధ్యమని వైద్యాధికారి మోహన్‌కృష్ణ తెలిపారు. సోమవారం పాలసముద్రం పీహెచ్‌సీలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్య పరీక్షలు ఉచితంగా చేశారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారంతో పాటు మజ్జిగ, పండ్ల రసం, ఆకుకూరలు, ఎక్కువగా నీరు తీసుకోవాలన్నారు. గర్భిణులు ప్రతినెలా వైద్య పరీక్షలు తప్పక చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ జ్ఞానశేఖర్, సూపర్‌వైజర్ సుశీల, మురళి పాల్గొన్నారు.

ప్రతినెలా పరీక్షలు చేయించుకోవాలి

గంగాధరనెల్లూరు: గర్భిణులు తప్పనిసరిగా ప్రతి నెలా పరీక్షలు చేయించుకోవాలని తూగుండ్రం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ దివ్య తెలిపారు. ప్రతి నెలా తొమ్మిదో తేదీ నిర్వహించే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. డాక్టర్ మాట్లాడుతూ గర్భిణులు రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. వైద్యుల సూచనలు పాటించాలన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలన్నారు. ఆరోగ్యవిద్యాధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రెండు సార్లు స్కానింగ్ చేసుకుంటే బిడ్డ ఎదుగుదల గురించి తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, పీహెచ్ఎన్. వరలక్ష్మి, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సురక్ష మాతృత్వ అభియాన్ గర్భిణులకు వరం

శ్రీరంగరాజపురం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సురక్ష మాతృత్వ అభియాన్ పథకం గర్భిణులకు వరమని మండల వైద్యాధికారి డాక్టర్ పల్లవి అన్నారు. సోమవారం గర్భిణులకు పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాకారమన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ గంగాదేవి, స్టాఫ్ నర్స్ శ్రీదేవి, ఎంఎల్‌హెచ్ కవిత, టెక్నీషియన్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

అలుపెరగని పోరాట యోధుడు జగనన్న







పుత్తూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న చైర్మన్ హరి, నాయకులు, పాలసముద్రం: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, నింద్రలో..



శ్రీరంగరాజపురంలో సంబరాలు చేసుకుంటున్న నాయకులు





వెదురుకుప్పం: కేక్ కట్ చేస్తున్న నాయకులు, పెనుమూరులో..

• వాడవాడలా పాదయాత్ర సంబరాలు

పుత్తూరు రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అలుపెరుగని పోరాట యోధుడని మున్సిపల్ చైర్మన్ ఏ.హరి కొనియాడారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర పూర్తి చేసి నాలుగేళ్లు పూర్తి అయిన నేపథ్యంలో సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులు పుత్తూరులోని వైఎస్సార్ విగ్రహానికి గజమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డి.జయప్రకాష్, మైనారిటీ ఫైనాన్స్ డైరెక్టర్ వీఎం.మాహీన్, ఎంఎల్ఓ దిలీప్‌మొదలియార్, కౌన్సిలర్లు బాలాజీ, జాన్ కెనడీ, కోఆప్షన్ సభ్యురాలు షకీలా, నాయకులు మనోహర్‌రెడ్డి, సురేష్‌రాజు, మునిరత్నం, చిన్నా, తిరునావక్కరసు, జనార్దన్‌యాదవ్, ఏకాంబరం, బుజ్జి, కుట్టి, మురళి, చిరంజీవి, చక్రీ, యూనస్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల రథసారథి జగన్

పాలసముద్రం: సంక్షేమ పథకాల రథసారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్, వైఎస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ తెలిపారు. సోమవారం ప్రజాసంకల్పయాత్ర పూర్తి చేసి నాలుగేళ్లు అయిన సందర్భంగా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గోవిందరాజు, సర్పంచ్ మహేష్, నాయకులు చంద్రశేఖర్‌రాజు, మునస్వామి నాయుడు, పయణి, గోపాల్ పాల్గొన్నారు.

నింద్రలో సంబరాలు

నింద్ర: మండల కేంద్రంలో సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభ, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్యామ్‌లాల్, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి మేరి, కోఆప్షన్ సభ్యుడు అనిల్, సింగిల్ విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజేష్, ఆర్బీకే చైర్మన్ వీరయ్యనాయుడు, నాయకులు వేణురాజు, బాబురెడ్డి, శివలింగారెడ్డి, మహేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు నివాళి

శ్రీరంగరాజపురం: ప్రజాసంకల్పయాత్ర పూర్తి చేసి నాలుగేళ్లు అయిన సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారీ కేక్ కట్ చేసి, జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. డీసీసీబీ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అనంతరెడ్డి, సర్పంచ్ హరిత, నాయకులు విజయబాబు, జనార్దన్, మణి, కుప్పయ్య, యేసయ్య, గోవిందయ్య, హరిప్రసాద్‌రెడ్డి, ఏకాంబరం పాల్గొన్నారు.

నవరత్నాలకు బీజం

వెదురుకుప్పం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాడు ప్రజాసంకల్ప పాదయాత్ర చేయడంతోనే నేడు అమలవుతున్న నవరత్నాల పథకానికి బీజం పడిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదరర్శి బండి హేమసుందర్ రెడ్డి అన్నారు. వెదురుకుప్పంలోని వైఎస్సార్‌సీపీ నేతలు గ్రామంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు రామయ్య, ఎంపీటీసీ సభ్యులు చిన్నబ్బ, గుణశేఖర్, కోఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, సింగిల్ విండో డైరెక్టర్ మునికృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందన్, నాయకులు నరసింహారెడ్డి, బొజ్జారెడ్డి, రామ్మూర్తి, చిన్నస్వామి, పరంధామరెడ్డి, వెంకటాచలం పాల్గొన్నారు.

జగనన్నతోనే ప్రజలు సుభిక్షం

పెనుమూరు(కార్వేటినగరం): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని పెనుమూరు ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. విజయకుమార్‌రెడ్డి, మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు యశోదారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దూదిమోహన్, ఏఎంసీ మాజీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యతీశ్వర్‌నాయుడు, మురళి, రామయ్య, సురేష్, బాబు పాల్గొన్నారు.

కాలువ నిర్మాణానికి స్థల పరిశీలన



గ్రామస్తులతో చర్చిస్తున్న ఆర్అండ్‌బీ డీఈఈ

పుత్తూరు రూరల్: మున్సిపాలిటీ 21వ వార్డులోని చినరాజుకుప్పం సర్వీసు రోడ్డులో కాలువ నిర్మాణానికి గల అవకాశాలను సోమవారం ఆర్అండ్‌బీ అధికారులు పరిశీలించారు. ఆర్అండ్‌బీ డీఈఈ అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ కాలువ నిర్మాణానికి నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఈ గిరీష్ పాల్గొన్నారు.